16-10-2023 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - జ్ఞాన సుఖము 21 తరాలు కొనసాగుతుంది, అది స్వర్గము యొక్క సదాకాలికమైన సుఖము, భక్తిలో తీవ్ర భక్తి ద్వారా అల్పకాలికమైన క్షణభంగురమైన సుఖము లభిస్తుంది"

ప్రశ్న:- ఏ శ్రీమతముపై నడుస్తూ పిల్లలైన మీరు సద్గతిని పొందగలుగుతారు?

జవాబు:- తండ్రి మీకు ఇచ్చిన శ్రీమతము ఏమిటంటే - ఈ పాత ప్రపంచాన్ని మరచి నన్నొక్కరినే స్మృతి చేయండి. దీనినే బలిహారమవ్వడము, జీవిస్తూనే మరణించడము అని అంటారు. ఈ శ్రీమతము ద్వారానే మీరు శ్రేష్ఠాతి శ్రేష్ఠముగా అవుతారు. మీ సద్గతి జరుగుతుంది. సాకార మనుష్యులు మనుష్యుల సద్గతిని చేయలేరు. తండ్రే సర్వుల సద్గతిదాత.

పాట:- ఓం నమః శివాయ...

ఓం శాంతి. పిల్లలు పాటను విన్నారు. ఉన్నతోన్నతుడు భగవంతుడు అన్న గాయనము ఉంది. నిజానికి భగవంతుని పేరు గురించైతే మనుష్యమాత్రులకు తెలియదు. ఎప్పటివరకైతే భగవంతుడు వచ్చి భక్తులకు తమ పరిచయాన్ని ఇవ్వరో, అప్పటివరకూ భక్తులకు భగవంతుని గురించి తెలియదు. జ్ఞానం మరియు భక్తి అని అయితే అర్థం చేయించడం జరిగింది. సత్య-త్రేతాయుగాలు జ్ఞాన ప్రారబ్ధము. ఇప్పుడు మీరు జ్ఞానసాగరుడి నుండి జ్ఞానాన్ని పొంది పురుషార్థము ద్వారా మీ సదాకాలికమైన సుఖపు ప్రారబ్ధాన్ని తయారుచేసుకుంటున్నారు, తర్వాత ద్వాపర, కలియుగాలలో భక్తి జరుగుతుంది. జ్ఞాన ప్రారబ్ధము సత్య, త్రేతాయుగాల వరకూ కొనసాగుతుంది. జ్ఞాన సుఖమైతే 21 తరాలు కొనసాగుతుంది. అది స్వర్గపు సదాకాలిక సుఖము. నరకములోనిది అల్పకాలికమైన, క్షణభంగురమైన సుఖము. సత్య, త్రేతాయుగాలలో జ్ఞాన మార్గం ఉండేదని, కొత్త ప్రపంచము, కొత్త భారత్ ఉండేదని పిల్లలకు అర్థం చేయించడం జరుగుతుంది. దానిని స్వర్గము అని అంటారు. ఇప్పుడు తమోప్రధానమైన భారత్ నరకముగా అయిపోయింది, అనేక రకాల దుఃఖము ఉంది. స్వర్గములో దుఃఖపు నామ, రూపాలు ఉండవు. గురువులను ఆశ్రయించవలసిన అవసరమే ఉండదు. భక్తుల ఉద్ధరణను భగవంతుడే చేయాల్సి ఉంటుంది. ఇప్పుడు ఇది కలియుగ అంతిమము, వినాశనము ఎదురుగా నిలబడి ఉంది. తండ్రి వచ్చి బ్రహ్మా ద్వారా జ్ఞానాన్ని ఇచ్చి స్వర్గ స్థాపనను చేస్తారు మరియు శంకరుని ద్వారా వినాశనమును, విష్ణువు ద్వారా పాలనను చేయిస్తారు. పరమాత్మ కర్తవ్యమును ఎవరూ అర్థం చేసుకోరు. మనుష్యులను పాపాత్మ, పుణ్యాత్మ అని అంటారు. పాప పరమాత్మ, పుణ్య పరమాత్మ అని అనరు. మహాత్మను కూడా మహాన్ ఆత్మ అని అంటారే కానీ మహాన్ పరమాత్మ అని అనరు. ఆత్మ పవిత్రముగా అవుతుంది. తండ్రి అర్థం చేయించారు - మొట్టమొదటి ముఖ్యమైన ధర్మం దేవీ-దేవతా ధర్మము, ఆ సమయంలో సూర్యవంశీయులే రాజ్యం చేసేవారు, చంద్రవంశీయులు లేరు, ఒకే ధర్మం ఉండేది. భారత్ లో బంగారము-వెండి యొక్క మహళ్ళు ఉండేవి, వజ్ర-వైఢూర్యాలతో ఇంటికప్పులు, గోడలు అలంకరించబడి ఉండేవి. భారత్ వజ్రతుల్యముగా ఉండేది, అదే భారత్ ఇప్పుడు గవ్వతుల్యముగా అయ్యింది. తండ్రి అంటారు, నేను కల్పము యొక్క అంతిమములో, సత్యయుగ ఆదికి మధ్యగల సంగమములో వస్తాను. భారత్ ను మాతల ద్వారా మళ్ళీ స్వర్గముగా తయారుచేస్తాను. ఇది శివశక్తి పాండవ సేన. పాండవుల ప్రీతి ఒక్క తండ్రి పైనే ఉంది. వారిని తండ్రి చదివిస్తారు. శాస్త్రాలు మొదలైనవన్నీ భక్తి మార్గపు సామాగ్రి. అది భక్తి మార్గము. ఇప్పుడు తండ్రి వచ్చి అందరికీ భక్తి ఫలముగా జ్ఞానాన్ని ఇస్తారు, దాని ద్వారా మీరు సద్గతిలోకి వెళ్తారు. సద్గతిదాత, సర్వుల తండ్రి ఒక్కరే. తండ్రినే జ్ఞానసాగరుడు అని అంటారు. అంతేకానీ మనుష్యులు మనుష్యులకు ముక్తి-జీవన్ముక్తులను ఇవ్వలేరు. ఈ జ్ఞానం ఏ శాస్త్రాలలోనూ లేదు. జ్ఞానసాగరుడు అని ఒక్క తండ్రినే అంటారు. వారి ద్వారా మీరు వారసత్వాన్ని తీసుకుంటారు, మళ్ళీ సర్వగుణ సంపన్నులుగా, 16 కళల సంపూర్ణులుగా అయిపోతారు. ఇది దేవతల మహిమ. లక్ష్మీ-నారాయణులు 16 కళల సంపూర్ణులు, సీతా-రాములు 14 కళలు కలవారు. ఇది చదువు. ఇది సామాన్యమైన సత్సంగమేమీ కాదు. సత్యమైనవారు ఒక్కరే, వారే వచ్చి సత్యాన్ని అర్థం చేయిస్తారు. ఇది ఉన్నదే పతిత ప్రపంచము. పావన ప్రపంచములో పతితులు ఉండనే ఉండరు, పతిత ప్రపంచములో పావనులు ఉండరు. పావనులుగా తయారుచేసేవారు ఒక్క తండ్రే. ఆత్మ శివాయ నమః అని అంటుంది. ఆత్మ తన తండ్రికి నమస్తే చెప్తుంది. ఒకవేళ ఎవరైనా - శివుడు నాలో ఉన్నారు అని అన్నట్లయితే, మరి వారు ఎవరికి నమస్కరిస్తున్నట్లు? ఈ అజ్ఞానము వ్యాపించియుంది. ఇప్పుడు పిల్లలైన మిమ్మల్ని తండ్రి త్రికాలదర్శులుగా తయారుచేస్తారు. ఆత్మలన్నీ ఎక్కడైతే ఉంటాయో, అది నిర్వాణధామము, మధురమైన ఇల్లు అని మీకు తెలుసు.

ముక్తినైతే అందరూ తలచుకుంటారు, అక్కడ మనం తండ్రితోపాటు ఉంటాము. ఇప్పుడు మీరు తండ్రిని స్మృతి చేస్తారు. సుఖధామంలోకి వెళ్ళినట్లయితే తండ్రిని తలచుకోరు. ఇప్పుడు ఇది దుఃఖధామము, అందరూ దుర్గతిలో ఉన్నారు. కొత్త ప్రపంచములో భారత్ కొత్తగా ఉండేది, సుఖధామముగా ఉండేది, సూర్యవంశీ, చంద్రవంశీ రాజ్యం ఉండేది. లక్ష్మీ-నారాయణులు మరియు రాధే-కృష్ణుల సంబంధము ఏమిటో మనుష్యులకు తెలియదు. ఆ రాజకుమారుడు, ఆ రాజకుమారి వేర్వేరు రాజ్యాలకు చెందినవారు. వారిరువురూ పరస్పరం సోదరీ-సోదరులని కాదు. ఆమె వేరుగా ఆమె రాజధానిలో ఉండేవారు, శ్రీకృష్ణుడు అతని రాజధానికి రాకుమారునిగా ఉండేవారు. వారి స్వయంవరం జరిగిన తర్వాత లక్ష్మీ-నారాయణులుగా అవుతారు. సత్యయుగములో ప్రతి వస్తువూ సుఖాన్ని ఇచ్చేదిగా ఉంటుంది, కలియుగములో ప్రతి వస్తువూ దుఃఖాన్ని ఇచ్చేదిగా ఉంటుంది. సత్యయుగములో ఎవరిదీ అకాలమృత్యువు జరుగదు. మేము నరుని నుండి నారాయణునిగా, నారి నుండి లక్ష్మిగా అయ్యేందుకు మా పరమపిత పరమాత్మ అయిన తండ్రి ద్వారా సహజ రాజయోగాన్ని నేర్చుకుంటాము అని పిల్లలైన మీకు తెలుసు. ఇది స్కూల్. ఆ సత్సంగాలు మొదలైనవాటిలోనైతే లక్ష్యము, ఉద్దేశ్యము ఏమీ ఉండదు. వేద-శాస్త్రాలు మొదలైనవాటిని వినిపిస్తూ ఉంటారు. తండ్రి ద్వారా మీరు ఈ మనుష్య సృష్టి చక్రాన్ని ఇప్పుడు తెలుసుకున్నారు. తండ్రినే జ్ఞానసంపన్నుడు, ఆనందసాగరుడు, దయార్ద్రహృదయుడు అని అంటారు. ఓ బాబా, మీరు వచ్చి దయ చూపించండి అని పాడుతారు. స్వర్గ స్థాపకుడైన తండ్రే వచ్చి సంగమములో స్వర్గ స్థాపనను చేస్తారు.

స్వర్గములో చాలా కొద్దిమంది మనుష్యులు ఉంటారు. మరి మిగిలిన ఇంతమంది ఎక్కడకు వెళ్తారు? తండ్రి అందరినీ ముక్తిధామంలోకి తీసుకువెళ్తారు. స్వర్గములో కేవలం భారత్ యే ఉండేది, మళ్ళీ భారత్ యే ఉంటుంది. భారత్ సత్యఖండముగా ఇక్కడే మహిమ చేయబడింది. ఇప్పుడైతే భారత్ నిరుపేదగా అయిపోయింది. ధనం కొరకు భిక్ష అడుగుతూ ఉంటారు. భారత్ వజ్రతుల్యముగా ఉండేది, ఇప్పుడు గవ్వతుల్యముగా అయ్యింది. ఈ డ్రామా రహస్యాన్ని అర్థం చేసుకోవాలి. మీరు రచయిత అయిన తండ్రిని మరియు వారి రచన యొక్క ఆదిమధ్యాంతాలను తెలుసుకున్నారు. మనుష్యులు వందేమాతరం అని గానం చేస్తారు కూడా, కానీ వందనం పవిత్రులకే చేయడం జరుగుతుంది. పరమాత్మయే వచ్చి వందేమాతరం అని అనడం మొదలుపెడతారు. నారి స్వర్గానికి ద్వారము అని శివబాబాయే వచ్చి అన్నారు. శక్తిసైన్యము ఉంది కదా. వీరు స్వర్గ రాజ్యాన్ని ఇప్పించేవారు, దానినే వరల్డ్ ఆల్మైటీ అథారిటీ రాజ్యం అని అంటారు. శక్తులైన మీరు స్వరాజ్య స్థాపనను చేసారు, ఇప్పుడు మళ్ళీ అది స్థాపన అవుతోంది. సత్యయుగాన్ని రామరాజ్యం అని అంటారు. ఇప్పుడు కూడా రామరాజ్యం కావాలి అని అంటూ ఉంటారు. కానీ దానిని మనుష్యులు ఎవ్వరూ తీసుకురాలేరు. నిరాకారుడైన గాడ్ ఫాదరే వచ్చి చదివిస్తారు. వారికి కూడా తప్పకుండా శరీరము కావాలి. తప్పకుండా బ్రహ్మ తనువులోకి రావాల్సి ఉంటుంది. శివబాబా అయితే ఆత్మలైన మీ అందరికీ తండ్రి. ప్రజాపిత కూడా మహిమ చేయబడ్డారు. పిత అనగా తండ్రి కదా. బ్రహ్మను గ్రేట్, గ్రేట్ గ్రాండ్ ఫాదర్ అని అంటారు. ఇప్పుడు ఆదిదేవ్ మరియు ఆదిదేవి ఇరువురూ కూర్చొని ఉన్నారు, తపస్య చేస్తున్నారు. మీరు కూడా తపస్య చేస్తున్నారు. ఇది రాజయోగము. సన్యాసులది హఠయోగము. వారెప్పుడూ రాజయోగాన్ని నేర్పించలేరు. గీత మొదలైన శాస్త్రాలు ఏవైతే ఉన్నాయో అవన్నీ భక్తి మార్గపు సామాగ్రి. వాటిని చదువుతూ వచ్చారు కానీ తమోప్రధానముగానే అయ్యారు. దేని ద్వారానైతే వినాశనం జరగనున్నదో, ఆ మహాభారత యుద్ధం ఇదే. సైన్స్ వేదాలలో ఏమీ లేదు. వాటిలో జ్ఞాన విషయాలు ఉన్నాయి. ఈ సైన్స్ బుద్ధి యొక్క చమత్కారము, ఆ ఇన్వెన్షన్లను కనుగొంటూ ఉంటారు. సుఖము కొరకు విమానాలు మొదలైనవాటిని తయారుచేస్తూ ఉంటారు, మళ్ళీ చివరిలో వీటి ద్వారానే వినాశనం జరుగుతుంది. ఈ సుఖము యొక్క నైపుణ్యము భారత్ లోనే ఉండిపోతుంది. దుఃఖము యొక్క నైపుణ్యము, హతమార్చడం మొదలైనవన్నీ అంతమైపోతాయి. సైన్స్ యొక్క తెలివి కొనసాగుతుంది. ఈ బాంబులు మొదలైనవన్నీ కల్పపూర్వము కూడా తయారయ్యాయి. పతిత ప్రపంచ వినాశనము మరియు కొత్త ప్రపంచ స్థాపన జరుగనున్నది. తండ్రి అంటారు, మీరు 84 జన్మలను పూర్తి చేసారు, ఇప్పుడు ఇక ఈ దేహము యొక్క అహంకారాన్ని వదలి తండ్రినైన నన్ను స్మృతి చేసినట్లయితే స్మృతి యొక్క యోగాగ్ని ద్వారా వికర్మలు వినాశనమవుతాయి. రావణుడు మీ చేత ఎన్నో వికర్మలను చేయించాడు. పావనముగా అయ్యేందుకైతే ఒకే ఉపాయము ఉంది. మీరు ఎలాగూ ఆత్మయే. నేను ఒక ఆత్మను అని అంటారు కూడా, అంతేకానీ నేను పరమాత్మను అని అనరు. నా ఆత్మకు కోపం తెప్పించకండి అని మీరు అంటారు. ఆత్మయే పరమాత్మ అని అనడం, ఇది చాలా పెద్ద పొరపాటు. ఇప్పుడు తమోప్రధానమైన వ్యభిచారీ భక్తి ఉంది. ఎవరు వస్తే వారికి కూర్చొని పూజ చేస్తారు. అవ్యభిచారీ స్మృతి అని ఒక్కరి స్మృతినే అంటారు. ఇప్పుడు వ్యభిచారీ భక్తి యొక్క అంతం కూడా జరుగనున్నది. తండ్రి వచ్చి అనంతమైన వారసత్వాన్ని ఇస్తారు. అందరికీ సుఖాన్ని ఇచ్చేవారు ఒక్క తండ్రి తప్ప ఇంకెవ్వరూ కారు. తండ్రి అంటారు, నా

ఒక్కరితో బుద్ధియోగాన్ని జోడించడం ద్వారానే అంతమతిని బట్టి గతి ఏర్పడుతుంది. నేను ఉన్నదే స్వర్గ రచయితను. ఇది ముళ్ళ ప్రపంచము. ఒకరితో ఒకరు పరస్పరం కొట్లాడుకుంటూ-గొడవపడుతూ ఉంటారు. ఇప్పుడు ఈ పాత ప్రపంచం మారుతోంది. జ్ఞానామృత కలశాన్ని మాతలపై ఉంచుతారు. ఇది జ్ఞానము. కానీ విషంతో పోలుస్తూ దీనిని అమృతము అని అంటారు. అమృతాన్ని వదిలి విషాన్ని ఎందుకు తీసుకోవాలి... అని అంటారు కూడా. శ్రీమతము ద్వారానే మీరు శ్రేష్ఠముగా అవుతారు. పరమపిత పరమాత్మ వచ్చి శ్రీమతాన్ని ఇస్తారు. శ్రీకృష్ణుడు కూడా శ్రీమతం ద్వారానే ఈ విధంగా అయ్యారు. ఇవి అర్థం చేసుకోవలసిన విషయాలు. ఈ పాత ప్రపంచమునంతటినీ మరిచి ఒక్క తండ్రినే స్మృతి చేయాలి. బలిహారం కూడా ఇప్పుడే అవ్వవలసి ఉంటుంది, దీనినే జీవిస్తూ మరణించడము అని అంటారు. భక్తి మార్గపు విషయాలు వేరు, అది భక్తి మార్గము. భక్తిలోనైతే ఎందరో గురువులు ఉన్నారు. కానీ సద్గతిదాత ఒక్క నిరాకార పరమపిత పరమాత్మయే. సాకార మనుష్యులు మనుష్యుల సద్గతిని చేయలేరు. సదాకాలికముగా సుఖాన్ని ఇవ్వలేరు. సదా సుఖాన్ని ఇచ్చేవారు ఒక్క తండ్రే. ఇది పాఠశాల. లక్ష్యము-ఉద్దేశ్యమును కూడా తండ్రే తెలియజేస్తారు. మీకు స్వర్గ సుఖాల వారసత్వము లభిస్తుంది అని అంటారు. మిగిలినవారంతా ముక్తిధామంలోకి వెళ్ళిపోతారు. శాంతిధామము, సుఖధామము మరియు ఇది దుఃఖధామము. ఈ చక్రము తిరుగుతూ ఉంటుంది, దీనిని స్వదర్శన చక్రము అని అంటారు. ఈ డ్రామా చక్రము నుండి ఎవ్వరూ ముక్తులవ్వలేరు. ప్రతి ఒక్కరిదీ తయారై-తయారుచేయబడిన అవినాశీ పాత్ర. తండ్రి మిమ్మల్ని చదివించి మనుష్యుల నుండి దేవతలుగా తయారుచేస్తున్నారు. ఆ తర్వాత ఎవరు ఎంతగా చదివితే అంత, కొందరు రాజులుగా అవుతారు, కొందరు ప్రజలుగా అవుతారు. ఇది సూర్యవంశీ రాజ్యం కదా. సత్యయుగములో సూర్యవంశీయులు ఉండేవారు, అప్పుడు ఇంకెవ్వరూ లేరు. భారతఖండమే ఉన్నతోన్నతమైన సత్యఖండముగా ఉండేది, ఇప్పుడు అసత్యఖండముగా అయ్యింది. దీనిని రౌరవ నరకము అని అంటారు. ధనం కొరకు ఎంత గొడవ జరుగుతూ ఉంటుంది. అక్కడైతే అసలు అప్రాప్తి అనే వస్తువేదీ ఉండదు, కావున దానిని ప్రాప్తి చేసుకునేందుకు పాపం చేయవలసిన అవసరమూ ఉండదు. తండ్రే ఈ మాతల ద్వారా ఈ భ్రష్టాచారీ ప్రపంచాన్ని శ్రేష్ఠాచారీగా తయారుచేస్తున్నారు. వీరిని తండ్రి వందేమాతరం అని అంటారు. సన్యాసులు వందేమాతరం అని అనరు. వారిది హద్దులోని సన్యాసము. ఇది అనంతమైన సన్యాసము. మొత్తం ప్రపంచమంతటినీ బుద్ధి ద్వారా సన్యసించాలి. శాంతిధామాన్ని సుఖధామాన్ని స్మృతి చేయాలి. దుఃఖధామాన్ని మర్చిపోవాలి. ఇది తండ్రి ఆజ్ఞ. తండ్రి ఆత్మలకు అర్థం చేయిస్తారు, మీరు ఈ చెవుల ద్వారా వింటారు. శివబాబా ఈ ఇంద్రియాల ద్వారా మీకు అర్థం చేయిస్తారు. వారు జ్ఞానసాగరుడు. వారు సాధు, సన్యాసి లేక మహాత్మ కారు. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. తండ్రిపై పూర్తిగా బలిహారమవ్వాలి. దేహ అహంకారాన్ని వదిలి యోగాగ్ని ద్వారా వికర్మలను వినాశనం చేసుకోవాలి.

2. లక్ష్యము-ఉద్దేశ్యమును బుద్ధిలో ఉంచుకుంటూ చదువును చదవాలి. తయారై-తయారుచేయబడిన డ్రామాను బుద్ధిలో ఉంచుకొని స్వదర్శన చక్రధారులుగా అవ్వాలి.

వరదానము:- సదా ఉల్లాస-ఉత్సాహాలు అనే రెక్కల ద్వారా ఎగిరే కళలో ఎగిరే శ్రేష్ఠ ఆత్మ భవ

జ్ఞాన-యోగాలతో పాటు ప్రతి సమయము, ప్రతి కర్మలో, ప్రతి రోజు కొత్త ఉల్లాస-ఉత్సాహాలు ఉండాలి, ఇదే ఎగిరే కళకు ఆధారము. పని ఎటువంటిదైనా కానీ, శుభ్రం చేసే పని అయినా, గిన్నెలు కడిగే పని అయినా, సాధారణ కర్మ అయినా అందులో కూడా ఉల్లాస-ఉత్సాహాలు న్యాచురల్ గా మరియు నిరంతరము ఉండాలి. ఎగిరే కళ ఉన్న శ్రేష్ఠ ఆత్మ ఉల్లాస-ఉత్సాహాల రెక్కల ద్వారా సదా ఎగురుతూ ఉంటుంది, ఆ ఆత్మ ఎప్పుడూ తికమకపడదు, చిన్న-చిన్న విషయాలలో అలసిపోయి ఆగిపోదు.

స్లోగన్:- ఎవరైతే నిర్మానచిత్తులుగా, అలసటలేనివారిగా మరియు సదా వెలుగుతున్న జ్యోతులుగా ఉంటారో, వారే విశ్వ కళ్యాణకారులు.